# నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటా...

**రానున్న ఎన్నికల్లో ఎంపీటీసీగా పోటీ చేస్తా...**

**ఓటు వేసిన ప్రతి వ్యక్తికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు**

**ఎస్.కె చాంద్ టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు**




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 16:** రామన్నపేట మండలంలో వార్డు సభ్యునిగా పోటీ చేసి సుమారుగా 100 పైగా వ్యక్తులు నాకు ఓటు వేసి ఆశీర్వదించినారు మీ యొక్క ఆశీర్వాదంతో వార్డు సభ్యులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రానున్న ఎన్నికల్లో రామన్నపేట ఎంపీటీసీగా కచ్చితంగా బరిలో ఉండి మీ ఆశీర్వాదం పొందుతాం ఓ తెలంగాణ ఉద్యమకారునిగా టిఆర్ఎస్ ఉద్యమ నేతగా మీ ముందుకు వస్తున్న నన్ను తప్పకుండా ఆశీర్వదించగలరు

# అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**వెంకట్ రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ రమేష్ ను సత్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న డిప్యూటీ సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు అల్లే లింగం, బాదావత్ కిషన్, బాదావత్ విజయమ్మ**









**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 16:** గ్రామ పంచాయతీ ఎన్నికలో ఎమ్మెల్యే శంకర్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాలావత్ రమేష్ అఖండ విజయాన్నీ సాధించడంతో నూతన సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ వార్డు సభ్యులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకట్ రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ రమేష్, డిప్యూటీ సర్పంచ్ నవీన్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు అల్లే లింగం, బాదావత్ కిషన్, బాదావత్ విజయమ్మలను ఎమ్మెల్యే శంకర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాదావత్ సామ్య నాయక్, సొమ్లె నాయక్, అల్లే సత్యం, మాలావత్ నర్సింలు నాయక్, అల్లే నర్సింలు, సత్యం అన్న, బాదావత్ రవి నాయక్, బాదావత్ రాజు నాయక్, బాదావత్ అంబర్ సింగ్, అల్లే మల్లేష్ , జీవన్ కుమార్ రెడ్డి, కేతావత్ రాజు నాయక్, గోవింద్ నాయక్, గోపాల్ నాయక్, బాదావత్ రామలింగం,పాత్లావత్ చందూలాల్, బాదావత్ సోనూ స్వామి,మాలావత్ బద్రు,మాలావత్ రాజు, మాలావత్ అజయ్, మాలావత్ సూర్య యువకులు రాము, వెంకట్, భాస్కర్, గణేష్, కుమార్, శివ, మురళి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవనంలో కేటీఆర్ చేతుల మీదుగా నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామ నూతన సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్ ఘన సత్కారం

**● ప్రజాతీర్పును.... నిలబెట్టుకోవాలి.కేటీఆర్ సూచన**

**● గ్రామ అభివృద్ధికి పాటుపడతా.... రాజేశ్వరి శ్రీనివాసులు స్పష్టం**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 16:** నర్సప్పగూడ గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాసులు, ఘన విజయం సాధించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందుతూ విజయాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బలపరిచిన అభ్యర్థి గెలుపొందిన సందర్భంగా సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాసులను టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...గ్రామ స్థాయి నాయకత్వమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలను గుర్తించి, గ్రామ అభివృద్ధి దిశగా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధితో ప్రజల మనసు గెలుచుకోవాలన్నారు.సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాసులు మాట్లాడుతూ...నర్సప్పగూడ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని మరువనని, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. పారదర్శక పాలనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మెండే కృష్ణ యాదవ్ , పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# లింగంధన గ్రామ సర్పంచ్ నాగిళ్ళ వెంకట్ శుభాకాంక్షలు....

**లింగందన గ్రామ సర్పంచ్‌ను సన్మానించిన సీనియర్ జర్నలిస్టులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 16:** కేశంపేట మండలం లింగంధన గ్రామ సర్పంచ్ నాగిళ్ళ వెంకట్ ను షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ టిడబ్లుజెఎఫ్ రాష్ట్ర నాయకులు కేపి, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు గణేష్, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ లు ఘనంగా సన్మానించారు.ఆత్మీయ మిత్రుడు స్నేహశీలిగా తమతో ప్రయాణం చేసి ఈనాడు సర్పంచ్గా పోటీ చేసి భారీ మ్యాత్రితో గెలవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన వెంకట్ అందరినీ కలుపుకుని గ్రామ అభివృద్ధి కి కృషి చేయాలని, మీడియా పరంగా వెంకట్ కు వెన్నంటే ఉండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# బీఆర్ఎస్ పోరాటయోధులకు ఘన సన్మానం

**ఓడినా!గెలిచినా!అండగా ఉంటాను: ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**అధికార కాంగ్రెస్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను భయాందోళనలకు గురించేసింది**

**స్వల్ప మెజారిటీతో ఓడిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్తులకు,**

**బీఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు మనోధైర్యం**

**ఎలికట్ట,వెంకన్నగూడ,ముట్ పూర్,అయోధ్య పూర్,రాసుమల్లగూడ గ్రామాల**

**నాయకులకు మనోధైర్యం: భరోసా కల్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 16:** షాద్ నగర్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగం తో పలుచోట్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఒత్తిడికి గురి చేశారని అక్కడక్కడ స్వల్ప మెజార్టీతో ఓడిపోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ కారణమైందని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.ముట్ పూర్ సర్పంచ్ అభ్యర్థిగా యాదయ్య, ఎల్లికట్ట సర్పంచ్ అభ్యర్థిగా పరమేశ్వర్ రెడ్డి,అయోధ్య పూర్ సర్పంచ్ అభ్యర్థిగా గోపాల్ నాయక్,రాసుమల్లగూడ సర్పంచ్ అభ్యర్థిగా రంగయ్య,వెంకన్నగూడ అభ్యర్థిగా లక్ష్మణ్ నాయక్,తదితరులు బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిన సర్పంచ్ అభ్యర్థులకు మరియు బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి భోరోసా కల్పిస్తూ ఎలాంటి సమయంలోనైనా అందుబాటులో ఉంటానని ఓడిన గెలిచిన ప్రజల్లో మీరు ఉండాలని పార్టీ బలోపేతం కొరకు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోటీ చేసిన అభ్యర్థులు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాట్లలో తిరుగులేని కొమ్మినేని రవీందర్

**● భారీ మెజారిటీతో ఐదోసారి గెలుపు**




**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 16 :** 25 ఏళ్లుగా ఆ గ్రామానికి ఆ దంపతులే ప్రతినిత్యం వహిస్తున్నారు. ప్రజలతో మమేకం కావడం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం మే ఎందుకు కారణం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా దాట్లకు చెందిన కొమ్మినేని రవీందర్ దంపతులు ఐదవ సారి భారీ విజయం సాధించారు దాట్ల గ్రామానికి బీసీ అయినా జనరల్ అండ్ రిజర్వ్ అయిన ఆ దంపతులే సర్పంచులు వస్తుండడం విశేషం మౌబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్లకు చెందిన కొమ్మినేని రవీందర్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు 1993లో తెలుగుదేశం పార్టీలో చేరిమండలం దాట్లకు చెందిన కొమ్మినేని రవీందర్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు 1993లో తెలుగుదేశం పార్టీలో నాటి దివంగత మాజీ మంత్రి నెమరుగమ్ముల యతి రాజారావు శిష్యుడుగా గుర్తింపు పొందారు 1995లో టిడిపి నర్సింహులపేట మండల అధ్యక్షుడిగా ఎన్నికై ఎనిమిది సార్లు అధ్యక్ష పదవికి కొనసాగారు ఈ క్రమంలో 2000 ఒకటిలో జరిగిన స్థానిక ఎన్నికల్లో దాట్ల సర్పంచ్ పదవి బీసీ జనరల్ కావడంతో రవీందర్ తొలిసారి బరిలోకి దిగి 470 ఓట్లతో విజయం సాధించారు తిరిగి 2007 ఎన్నికల్లో సర్పంచ్ పదవిని అండ్ రిజర్వ్ చేసిన రవీందర్ 498 ఓట్లతో రెండవసారి గెలుపొందారు 2013లో దాట్ల సర్పంచ్ పదవిని జనరల్ ఉమెన్ కు కేటాయించడంతో రవీందర్ భార్య మంజుల పోటీ చేసి 780 ఓట్లతో గెలుపొందారు తమ పట్టును చాటుకున్నారు 2019లో దాట్ల అన్ రిజర్వుడు చేయగా తిరిగి కొమ్మినేని రవీందర్ బరిలోకి దిగారు అయితే ఆ సమయంలో చోటు చేసుకున్న వివాదం వార్తల్లోకి ఎక్కింది రవీందర్ నామినేషన్ చెల్లుబాటు కాలేదంటూ అధికారులు పేర్కొనగా ఆయన అభిమానులు గ్రామస్తులు జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు గ్రామంలోని సెల్ టవర్ ఎక్కి నిరసన ప్రకటించారు దీంతో ఆనాటి కలెక్టర్ ప్రత్యేక రవీందర్ పోటీలో ఉన్నట్టు ప్రకటించారు అప్పుడు జరిగిన ఎన్నికల్లో రవీందర్ 782 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఆయన సతీమణి కొమ్మినేని మంజుల 260 ఓట్లు తేడాతో గెలుపొందారు గత 25 ఏళ్లుగా అయితే రవీందర్ లేదంటే ఆయన సతీమణి మంజుల గ్రామానికి సర్పంచ్గా సేవలందిస్తూ వస్తున్నారు ఇక దాట్ల గ్రామస్తులు కొమ్మినేని కుటుంబానికి జై కొట్టడం విశేషం

# నూతన సర్పంచ్‌లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 16:** నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించిన సర్పంచ్ వార్డు మెంబర్ లు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ సందర్భంగా నూతన సర్పంచ్ వార్డు సభ్యులను ఆయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయనను కలిసిన వారిలో రామన్నపేట మండలంలోని బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయి కుమార్, లక్ష్మాపురం సర్పంచ్ పులిపలుపుల సునీత వీరస్వామి, పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, కుంకుడుపాముల సర్పంచ్ గొలుసుల సత్తయ్య లను ఆయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కట్టంగూరు మేజర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరచిన సర్పంచ్ ముక్కాముల శేఖర్ శ్యామల, చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మీ ప్రసన్న లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు..

# విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసిన కరస్పాండెంట్ హర్మల్ రవిప్రకాష్

**పాఠశాల శుభ్రంగా ఉంటేనే మనసు ప్రశాంతం: రవి ప్రకాష్**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 16:** వివేకానంద బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు శ్రమదానం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల ప్రాంగణాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలికలు స్వయంగా శుభ్రత పనులు చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ హర్మల్ రవిప్రకాష్ మాట్లాడుతూ.. పాఠశాల శుభ్రముగా ఉన్నపుడే విద్యార్థుల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ప్రశాంతమైన వాతావరణంలోనే మంచి విద్యాభ్యాసం సాధ్యమవుతుంది అని తెలిపారు.చిన్న వయసు నుంచే శ్రమదానం, క్రమశిక్షణ, బాధ్యత వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. అలాంటి అలవాట్లే భవిష్యత్తులో జీవితంలో ఎలా ముందుకు సాగాలో దారి చూపుతాయని పేర్కొన్నారు.శ్రమదానం కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఆయనే స్వయంగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. బాలికలు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలని, ప్రతిభను నిరూపించుకోవడంలో బాలికలు ఏమాత్రం తక్కువ కాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థినులను ఆయన అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

